విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 20 డిసెంబర్ 2025

# అనంతపురం పోలీసులకు రాష్ట్ర స్థాయి గౌరవం

## రాయదుర్గం సీఐ వెంకటరమణ కు ప్రత్యేక గుర్తింపు

అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతూ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న భారీ ఆర్థిక మోసానికి తెరదించడంతో అనంతపురం జిల్లా పోలీసులకు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక, ఏ బి సి డి, అవార్డు వరించింది.

శుక్రవారం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర డీజీపీ ,హరీష్ కుమార్ గుప్తా, గారి చేతుల మీదుగా ఈ అవార్డును అనంతపురం జిల్లా ఎస్పీ . జగదీష్ , స్వీకరించారు. ఈ సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ షిమూషి ,ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కాంబోడియా నుంచి డిల్లీ వరకూ%్రా% ఫేక్ యాప్ మోసం గుట్టు రట్టు

కాంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్‌లను ఆపరేట్ చేస్తూ, డిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా ఫ్రాడ్ డబ్బును ఫేక్ అకౌంట్లలోకి మళ్లిస్తున్న ముఠా గుట్టును జిల్లా పోలీసులు అత్యంత నైపుణ్యంతో ఛేదించారు.

సైబర్ బృందాల సమన్వయంతో విజయం

జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ పర్యవేక్షణలో, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సీఐలు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్, ఎస్సైలు నాగమధు, గుర్నాథ రెడ్డి నేతృత్వంలో రాయదుర్గం యు.పి.ఎస్, రాయదుర్గం రూరల్ మరియు జిల్లా సైబర్ విభాగం పోలీసులు సమిష్టిగా రంగంలోకి దిగారు.

రూ.41.20 లక్షల స్వాధీనం%్రా% ఐదుగురు అరెస్ట్

01-08-2025న ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి,
రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్‌ఫోన్లు, కారు, 20 ఏటీఎం కార్డులు,
15 సిమ్ కార్డులు, 05 బ్యాంక్ పాస్‌బుక్స్, 10 చెక్‌బుక్స్, 02 రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో దేశవ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ బ్యాంక్ అకౌంట్లలోకి మోసపూరితంగా డబ్బు బదిలీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఫ్రాడ్ డబ్బును క్రిప్టో కరెన్సీ ద్వారా విదేశాలకు తరలించే ప్రయత్నంలో ఉన్న సమయంలోనే పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకున్నారు.

ప్రజల్లో నమ్మకమే లక్ష్యం

ఇలాంటి కీలక కేసులను సమర్థవంతంగా ఛేదించినప్పుడే పోలీసులపై ప్రజల్లో









గౌరవం పెరుగుతుందని జిల్లా ఎస్పీ ,జగదీష్ , పేర్కొన్నారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని క్లిష్టమైన కేసులను సమిష్టిగా, వేగంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

జిల్లాకు అరుదైన గౌరవం

రాష్ట్ర వ్యాప్తంగా కీలక నేరాల దర్యాప్తులో అసాధారణ ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాలకు మూడు నెలలకు ఒకసారి ప్రకటించే ఈ ఏబిసిడి, అవార్డు అనంతపురం జిల్లాకు దక్కడం విశేషం. ముఖ్యంగా గౌరవ రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జిల్లా పోలీసుల కృషికి మణిరత్నంగా నిలిచింది

## పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా సీఎం ఆర్ ఎఫ్



రాయదుర్గం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రిలో ఖరీదైన చికిత్స చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక చేయుత నందిస్తూ ఆదుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 8.89లక్షల చెక్కులను 30 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓవైపు పేదరికం, మరో వైపు ఆర్థిక ఇబ్బందులతో బంధువుల దగ్గర అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక చేయూత సంతృప్తినిస్తోందన్నారు. స్థానికులు చాలామంది కర్ణాటక రాష్ట్రంలోనీ బళ్లారి, బెంగళూరు నగరాలకు వెళ్ళి చికిత్స చేయించుకొంటున్నారన్నారు. అలాంటి వాళ్లకు ఎంతో కొంత ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక ఊరట కలుగుతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఏడాదిన్నర కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలోనే 210 మందికి రూ. 1.67కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయటం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గంలో ఉండే ప్రజలకే ఇంత పెద్ద ఎత్తున చేయగలుగు తున్నామంటే... అది ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదార స్వభావానికి నిదర్శనమన్నారు. సాయం అందుకుంటున్న వారంతా కూడా పేద కుటుంబాలకు చెందిన వారేనన్నారు. కూలి పని చేసుకునే ఓ వ్యక్తికి బ్రెయిన్లో ఇబ్బంది వచ్చి ఆపరేషన్ చేయించుకుంటే ఈరోజు రూ.లక్ష పైన సాయం అందించామన్నారు. ఇలాంటి ఎన్నో కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందటమనేది చాలా ఊరట కలిగించే అంశమన్నారు. ఇలాంటి సహాయాలు భవిష్యత్తులో మరింత ఎక్కువ మందికి అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయదుర్గం ప్రజల తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశా-రు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కురుబ హనుమంతు, పాటిల్ మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, పోరాళ్ల పురుషోత్తం, ప్రశాంతి, సోము, తదితరులు పాల్గొన్నారు

## సిపి గ్రామ కమిటీ, రచ్చబండ కార్యక్రమం

కూడేరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
కూడేరు మండలం పి. నారాయణపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం రోజున వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పిఎసి మెంబెర్ వై. విశ్వేశ్వరరెడ్డి, సూచనలు మేరకు కూడేరు మండలం పి. నారాయణ పురం గ్రామ పంచాయతీ ఎంపీపీ యం.నారాయణ రెడ్డి , ఆధ్వర్యంలో 19/12/2025 తేది న రచ్చ బండ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిలుగా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర , జోనల్ ఇంచార్జి కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోపుదుర్తి రామాంజినే-యులు, ముద్దలాపురం. సర్పంచ్ ధనుంజయ, మాజీ సర్పంచ్ సుబ్బర శ్రీధర్, హాజరు అయినారు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. పార్టీ కి అండగా ఉండి కష్టపడే కార్యకర్తలు కు మంచి భవిష్యత్తు ఉంటుంది అని తెలిపారు.

అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ పంచాయతీ కమిటీ
గ్రామ పార్టీ అధ్యక్షులు :
కె .నాగేశ్వర రెడ్డి,
ప్రధాన కార్యదర్శిలు:
కె.నారాయణ రెడ్డి, వి.హరినాథ రెడ్డి, కమ్మే వెంకటేష్,
మురళి, పి.రామకృష్ణ రెడ్డి, కార్యదర్శులు:వి.హనుమంతరెడ్డి,సుబ్బర ఎర్రిస్వామి, లక్ష్మినారాయణ రెడ్డి, కె.శివారెడ్డి,కమిటీ సభ్యులు:
రాకేట్ల శివానంద రెడ్డి, తాటిగొట్ల హనుమంతరెడ్డి, అక్కులన్న,కమ్మే రామాంజినేయులు, వి రామచంద్రారెడ్డి, ఆదినారాయణ,అనుబంధ విభాగం




అధ్యక్షులు : రైతు విభాగం అధ్యక్షులు:వి.మాధవ రెడ్డి,రైతు ప్రధాన కార్యదర్శిలు :నాగిరెడ్డి,ముత్యాలు రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు:సుబ్బర శ్రీధర్ యువజన విభాగం అధ్యక్షులు:అసాదు రాజు
స్టూడెంట్ విభాగం : సాయికుమార్
సోషల్ మీడియా:పవన్ కుమార్ రెడ్డి,ఎస్సీ సెల్ విభాగం:జర్రి పోతుల ముత్యాలు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ వైస్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి మాధవ రెడ్డి సుబ్బర శ్రీధర్ వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి గారికి మరియు య-ువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో పి నారాయణ పురం గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జగనన్న పుట్టినరోజు సందర్భంగా కువైట్‌లో రక్తదాన శిబిరం - 67 మంది రక్తదానం..

శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి%ు% ఎన్నారై కోఆర్డినేటర్ఆలూరు సాంబ శివారెడ్డి

జగనన్న పుట్టినరోజు వేడుకల సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం %-% కువైట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 67 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, కువైట్ సెంట్రల్ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారుఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.

జగనన్న పుట్టినరోజును కేక్ కట్ చేసి జరుపుకోవడం కంటే, ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడమే నిజమైన గౌరవం" అని పేర్కొన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జగనన్న గారి సంతకంతో సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేసి, వారి సేవకు గౌరవం తెలపడం జరిగింది. ఇది సేవాభావం కలిగిన వారికి ప్రోత్సాహం కావడంతో పాటు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.జగనన్న పాలనలో సేవ, మానవత్వం, ప్రజల పట్ల బాధ్యతే ప్రధాన లక్ష్యమని, అదే భావంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించామని కూడా ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఎలియాస్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలి రెడ్డి, కో-కన్వీనర్లు, అడ్వైజర్లు, కమిటీ సభ్యులు ముఖ్యపాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, ఇది సమాజానికి అత్యవసరమైన సేవ అని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణనివ్వాలని సాంబశివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.జగనన్న పుట్టినరోజు వేడుకలు ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా, నిరంతర సేవా కార్యక్రమంగా కొనసాగించాలని అని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా మన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారి జన్మదిన వేడుకలు.

అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదానం మరియు వాసవి వృద్ధాశ్రమం నందు వృద్ధుల మధ్య కేక్ కటింగ్ మరియు అన్నదానం కార్యక్రమాలు.

అనంతపురం ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితమై, నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం పట్టణంలోని ఆర్యవైశ్య హాస్టల్ నందు వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఎంపీ గారి పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. అనంతరం అదే వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేయడం



జరిగింది. అదేవిధంగా, అనంతపురం ఆర్ (ఆర్) కాన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## ""ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు

అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
21 ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 21 ఆదివారం నిర్వహించబోయేటువంటి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కోసం చేయవలసిన కార్యక్రమాలను వివరించి తగు సూచనలను ఆదేశాలను ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ ప్రస్తుతం పోలియో కేసులు మన దేశంలో లేనప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో కేసులు ఉండటం వల్ల ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ఐదు సంవత్సరంలోపు వయసు గల పిల్లలందరికి ఇప్పటికే గుర్తించిన ప్రకారం నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు వేయించాలనీ, గుర్తించిన పోలియో చుక్కల కేంద్రానకి సరిపడా వ్యాక్సిన్ ని సరఫరా చేయడానికి తగిన వ్యాక్సిన్ క్యారియర్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఇన్వర్టర్స్ ని కూడా



ఏర్పాటు చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో వ్యాక్సిన్ పాడు కాకుండా పూర్తిస్థాయిలో గోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. మొదటి రోజు ఆదివారం నాడు గుర్తించిన పల్స్ పోలియో కేంద్రం నందు పోలియో చుక్కలు వేసి తదుపరి రెండు రోజులు పాటు ప్రతి ఇంటిని సందర్శించి వేసుకుని పిల్లలను గుర్తించి వారికి వ్యాక్సిన్ వేసి నూరు శాతం పూర్తిచేయాలని కోరారు ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయి-లోనూ, అలాగే మండల స్థాయిలోనూ అనుబంధ శాఖలు ఐసిడిఎస్, మండల రెవెన్యూ ఎంపీడీవోస్ అలాగే స్వచ్ఛంద సంస్థలతో మొదలగు శాఖలతో సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, డాక్టర్ జయలక్ష్మి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు

## యాడికిలో పలు అభివృద్ధి పనులు వేగవంతం



యాడికి, డిసెంబర్ 19 (అనంత ప్రభ )
తాడిపత్రి ఎమ్మెల్యే శ్రీ జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన సందర్భంగా చెన్నకేశవ స్వామి కాలనీలో నివసిస్తున్న ప్రజలు కల్వర్టు సౌకర్యం లేక మురికి కాలువల మధ్యనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని తమ సమస్యను విన్నవించారు. కాలనీవాసుల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి కల్వర్టు నిర్మానానికి మంజూరు చేయడముతో, గురువారం గుత్తేదారులు కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను యాడికి మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, ఫైబర్ చందు, సెల్ పాయింట్ చాంద్ బాషా, కోటవీధి షేక్షా, పూలతోట రవి, పాండు, పూలతోట ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నారాయణకు వైసిపి నాయకుల పరామర్శ



యాడికి, డిసెంబర్ 19 (అనంత ప్రభ )
యాడికి మండలము రాయలచెరువు గ్రామానికి చెందిన గందోడి నారాయణకు మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన అనంతపురంలోని సవీరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా నారాయణను వైఎస్సార్‌సీపీ యాడికి మండల కన్వీనర్ ఎం. సంజీవ రాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చందన రాగుల వెంకటరామిరెడ్డి పరామర్శించారు. నారాయణ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నారాయణ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు

## ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు



యాడికి, డిసెంబర్ 19 (అనంత ప్రభ )
అనంతపురం ఎంపీ శ్రీ అంబిక లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని యాడికి మండలానికి చెందిన టీడీపీ నేతలు ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మండల కన్వీనర్ దడియాల ఆది, కోడూరు నీలకంఠారెడ్డి, నాగమునిరెడ్డి, నరసింహులు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. అరెస్ట్



తాడిపత్రి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
2025 వ సంవత్సరం డిసెంబర్ నెల 19 వ తేదిన మధ్యాహ్నం 02.00 గంటలపుడు తాడిపత్రి టౌన్ లోని నందలపాడు ఓపెన్ ఏరియాలో "మంగ పత్తా" అను జూదమును డబ్బులు ఫణముగా పెట్టి కొంతమంది వ్యక్తులు ఆడుతూ ఉండగా తాడిపత్రి టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ గారు తన సిబ్బందితో దాడి చేసి 1) పేరం. ప్రతాప్ రెడ్డి, 2) పి. కుమారస్వామి రెడ్డి, 3) ఇగుడూరు. సత్యనారాయణ రెడ్డి, 4) ఆర్. విజయ భాస్కర్ రెడ్డి, 5) తాతి రెడ్డి. నిర్మలానంద రెడ్డి లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రు.17,840/-లు మరియు 5 సెల్ ఫోన్స్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనది.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరంలో సీసీ రోడ్డు నిర్మాణం



ధర్మవరం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద సుమారు 275 మీటర్ల పొడవుతో, రూ.40 లక్షల జనరల్ ఫండ్ వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...., పట్టణ అభివృద్దే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సమన్వయంతో ధర్మవరంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రోడ్లు నిర్మించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారం, చొరవతో, ఆయన ఆధ్వర్యంలో మంజూరైన నిధులతో జరుగుతుండడం ధర్మవరం ప్రజలకు శుభపరిణామమని హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ధర్మవరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన నిధులు మంజూరు చేయడం వల్లే ఇలాంటి అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని తెలిపారు.

## యాడికిలో పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృత అవగాహన ర్యాలీ



యాడికి, డిసెంబర్ 19 (అనంత ప్రభ )
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మరియు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు నేతృత్వంలో యాడికి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో మానవహారం నిర్వహించారు. అనంతరం కోన రోడ్, ఎమ్మార్వో కార్యాలయం మీదుగా యాడికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ ఓ జుబేదా మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రజలకు పల్స్ పోలియో కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. ఈ నెల 21వ తేదీన యాడికి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంయుక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం 5 రూట్లుగా విభజించడంతో పాటు, ఆర్టీసీ బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్‌లో రెండు ట్రాన్సిట్ పాయింట్లు, ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేశారు. మొత్తంగా 50 పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేయగా, వీటి ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల లోపు వున్న 4,434 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కావున ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను తప్పనిసరిగా పోలియో బూతులకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు

## ఉపాధి హామీ పథకములో గాంధీ పేరు మార్పుపై కేంద్రంపై సీపీఐ ఆగ్రహం



యాడికి, డిసెంబర్ 19 (అనంత ప్రభ )
ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించాలనే ప్రయత్నం అవమానకరమని సీపీఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సీపీఐ యాడికి మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం పథకాల పేర్లు మారుస్తూ ప్రజలను మభ్యపెడుతోందని వారు విమర్శించారు. యాడికి మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చిన అనంతరం ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును తీసివేయాలని చూడటం సరికాదన్నారు. ఉపాధి హామీ చట్టంలో చేస్తున్న సవరణలు పథకాన్ని బలహీనపరచేలా ఉన్నాయని దుయ్యబట్టారు. ఇప్పటివరకు గ్రామీణ పేదలకు హక్కుగా ఉన్న ఉపాధి హామీ పథకం, భవిష్యత్తులో ప్రభుత్వ మన్నింపుపైనే ఆధారపడే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 100 పనిదినాలను 125కు పెంచడం మంచిదేనని చెప్పినా, ఇప్పటివరకు గ్యారెంటీగా ఉన్న 100 రోజులు కూడా పూర్తిగా కల్పించలేకపోతున్నారని గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకాన్ని కుదించే ప్రయత్నాలను ప్రజలు నిరసించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేర్ల మార్పు వంటి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సీపీఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ నెల 22న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహించనున్నట్లు ప్రకటిస్తూ, వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సీపీఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22 న తహాశీల్దారు కార్యాలయం వద్ద జరిగే సిపిఐ నిరసన కార్యక్రమలు జయప్రదం చేయండి



ఆత్మకూరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం గొరిదిండ్ల తండాలో శుక్రవారం రోజు న సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాసిల్దార్ కార్యాలయం వద్ద 22వ తేదీన సిపిఐ నిర్వహిస్తున్న "నిరసన" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామకృష్ణ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మరియు మిషన్ అజీవిక గ్రామీణ్ " అనే కొత్త బిల్లు ను తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ, రాష్టాలపై భారం పడేవిదంగా చర్యలకు పూనుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదు. వేతనాలు పెరుగుదల,పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం,సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది. చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తోందని వారు అన్నారు. కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ఎం.రమేష్, నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్లు పాల రామకృష్ణ, మండల కార్యదర్శిబండారు శివ, గోపాల్‌లినాయక్, సరస్వతి ,నల్లమ్మ,లక్ష్మి, లలితమ్మ ,లక్ష్మీదేవి, గోవిందు,హనుమన్న ,కృష్ణమూర్తి ,నాగరాజునాయక్, తులసి నాయక్, తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం, ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మతో కలిసి విజయవాడలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు, అందరం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దేవాలయ అభివృద్ధి తోడ్పడాలని మంత్రి ఆనం నారాయణరెడ్డి కి విజ్ఞప్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. దేవాలయం పునర్నిర్మాణం కోసం రు.14.50 కోట్లతో అంచనాలు తయారు చేయించామన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తో కలిసి పాలకమండలి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి ఆలయ పునర్ నిర్మాణ విషయం తీసుకువెళ్లారు. రాప్తాడు మండలం పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సుమారు రు. 3 కోట్ల నుంచి రు.6 కోట్ల నిధులు మంజూరు గురించి కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత దేవాదాయ శాఖ మంత్రి కి వివరించారు.(శ్రీదేవి, భూదేవి దేవాలయాలు నిర్మాణం, ఫ్లోరింగ్, మండపం నిర్మాణానికి).
ఆత్మకూరు మండలం, పంపనూరు దేవస్థానం అభివృద్ధి పనులకు సుమారు రు.14 కోట్ల వరకు నిధులు మంజూరు గురించి, అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో రాప్తాడు మార్కెట్ యార్డ్ కోసం స్థలం, అనంతపురము రూరల్ మండలం, కక్కలపల్లి టమోటా మార్కెట్ యార్డ్ కోసం స్థలం కేటాయించడం గురించి విజ్ఞప్తి చేశారన్నారు. అలాగే నియోజకవర్గంలోని 6 మండలాలలో భజన మందిరాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్టు ద్వారా సహకరించమని విజ్ఞప్తి చేశారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. స్థానికంగా ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి దాతలను ఆహ్వానించి వారి సహకారం కూడా తీసుకొని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేయవలసిందిగా మంత్రి సూచించారన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ , ఎస్ ఈ శేఖర్, సూపరింటెండెంట్ విజయ శేఖర్ రెడ్డి లను కలిసి ఆలయ నిర్మాణ ప్రతిపాదనలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, పంపనూరు ఆలయ అధ్యక్షులు గుట్టూరు వేణుగోపాల్ రెడ్డి, ఈవో బి. బాబు పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం లో సిమెంట్ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని ఎన్నికలకు ముందు ఓటు అడిగే కి పోయిన సునితమ్మ తో అప్పట్లో సమస్యను ఆ కాలనీ వాసులు విన్నవించుకున్నారు,, ఎన్నికలు అయ్యాక గెలిచిన వెంటనే సి సి రోడ్లు లు వేస్తామని హామీ ఇచ్చింది. , ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆత్మకూరు మండలం లో ఇప్పటికే 4 కోట్లతో సీసీ రోడ్లు 2కోట్లతో తారు రోడ్డు వేయించింది అని మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు.ఆ కాలనీ వాసులు మాట్లాడుతూ మండల కేంద్రమైన ఇంతవరకు సిమెంట్ రోడ్డు లేక వర్షం వస్తే నీరు నిలబడి చాలా ఇబ్బంది పడ్డాము అప్పటి వైసిపి రోడ్లు వేస్తామని ఒక్క సారి, మండల నాయకులు 2సార్లు కొబ్బరికాయలు కొట్టి మోసంగించరన్నారు.వైసిపి ప్రభుత్వం బీసీ ల తో ఓటు వేయించుకొని అభివృధి చేయలేదు కానీ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం లో మాజీమంత్రి వర్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అభివృధి చేస్తుందన్నారు. బీసీ ల కాలనీ లు ఒక్క పరిటాల సునీతమ్మ తోనే అభివృధి జరిగిందని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు అన్నారు

## పంపనూరు ఆలయాన్ని సందర్శించిన సంయుక్త కమిషనర్



ఆత్మకూరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలోని దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ జిల్లా లోని పలు దేవాలయాలను సందర్శించారు. అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం, కొండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణాన్ని పరిసరాలను పరిశీలించారు. ఆలయ సిబ్బంది సంయుక్త కమిషనర్ కు సహకరించి వారు అడిగిన విషయాలకు వివరాలు అందజేశారు

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు



శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్నజాలపురం టీడీపీ నాయకులు సుధాకర్ అనంతపురం పార్లమెంట్ ఎంపీ.అంబికా లక్ష్మీనారాయణ వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నాయకులు చిన్నజాలపురం సుధాకర్, చెన్నమయ్య

## అనంతపురం లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు...



అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని ఏ7 కన్వెన్షన్ హాల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు.


## అనంతపురం ఎంపీ జన్మదిన వేడుకల్లో - వాల్మీకి సంఘం అధ్యక్షులు



రాయదుర్గం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)
రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి అనంతపురం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ అంబిక జన్మదిన వేడుకల్లో పాల్గొని పూలమాలతో సత్కరించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరుపేదలు, ప్రజాసేవలకు సేవలందిస్తూ అహర్నిశలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అన్ని సామాజిక వర్గాల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్ పాల్గొన్నారు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com